**పత్రికా ప్రకటన**


**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

సమాచార విభాగము, కేంద్రీయ కార్యాలయము

ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబయి-400001

వెబ్ సైట్ : www.rbi.org.in

ఇ-మైల్ : helpdoc@rbi.org.in

ఫోన్: 91 22 2266 0502

ఫ్యాక్స్: 91 22 2266 0358


జూన్ 07, 2016

# భారతీయ రిజర్వ్ బ్యాంక్‌చే అగ్రోహ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్, తెలంగాణా పై జరిమానా విధింపు

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించే మేరకు), సెక్షన్ 47A (1) (b) (సెక్షన్ 46 (4) తోకలిపి), ద్వారా తమకు దఖలుపరచబడిన అధికారాలతో, రిజర్వ్ బ్యాంక్, అగ్రోహ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్, తెలంగాణ పై, బ్యాంక్ డైరెక్టర్లు/వారి బంధువులకు రుణాలు జారీ చేయడంలో రిజర్వ్ బ్యాంక్ యొక్క ఆదేశాలు/ మార్గదర్శకాలు ఉల్లంఘించినందుకు, ₹ 1. 00 లక్ష (కేవలం రూపాయిలు ఒక లక్ష) నగదు జరిమానా విధించింది.

రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన షోకాజ్ నోటీస్‌కు బ్యాంక్ లిఖితపూర్వక జవాబు ఇచ్చింది. ఈ సంఘటనలో వాస్తవాలు, బ్యాంక్ ఇచ్చిన జవాబు పరిశీలించిన పిమ్మట, ఉల్లంఘనలు నిరూపితమైనట్లు, అవి జరిమానా విధించదగ్గవేనని, రిజర్వ్ బ్యాంక్ నిర్ధారణకు వచ్చింది.

సంగీతా దాస్

డైరెక్టర్

పత్రికా ప్రకటన : 2015-2016/2840